



EVENING EDITION

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

4PM
www.suryaa.com
మంగళవారం
15-07-2025
పేజీలు: 02




## రేపు తెలుగు రాష్ట్రాల
# సిఎంల భేటీ

తెలుగు రాష్ట్రాల జల వివాదాలపై కేంద్ర ప్రభుత్వం ఈనెల 16వ తేదీ న ఇరు రాష్ట్రాల సిఎంలతో సమావేశాన్ని ఏర్పాటుచేసింది. కేంద్ర జలశక్తి మంత్రి సిఆర్ పాటిల్ నేతృత్వంలో జరిగే ఈ సమావేశానికి తె లంగాణ సిఎం రేవంత్‌రెడ్డి, ఎపి సిఎం చంద్రబాబునాయుడులను ఆహ్వానిస్తూ సోమవారం జలశక్తి శాఖ సర్కుల్ జారీచేసింది. తెలు గు రాష్ట్రాల ముఖ్యమంత్రుల స మావేశం న్యూ ఢిల్లీ లో 16వ తేదీన మధ్యాహ్నం 2:30 గంటలకు జరుగనున్నది. ఇదిలా ఉండగా, కృష్ణా, గోదావరి నదీ జలాల్లో తెలంగాణ వాటాలను సాధించేందుకు కేం ద్రంపై ఒత్తిడి తీసుకురా వాలని సి ఎం రేవంత్ రెడ్డి నిర్ణయించారు. కృ ష్ణా, గోదావరి జలాల్లో తెలంగాణ కు రావాల్సిన ప్రతి నీటి బొట్టును సద్వినియోగం చేసుకోవాలని, న్యా యపరంగా రావాల్సిన నీటి వా టాల సాధన కు కేంద్ర ప్రభుత్వంపై మరింత ఒత్తిడి పెంచాలని నిర్ణయించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మంగ ళవారం ఢిల్లీకి వెళ్లనున్నారు. మధ్యాహ్నం ఆయన ఢిల్లీ బయలుదేరి వెళ్లి బుధ, గురురవారాలు(జులై 16, 17 తేదీలు) అక్కడే ఉంటారని సమాచారం. బిసి రిజర్వేషన్ల అంశంపై కేంద్ర ప్రభుత్వ పెద్దలను కలవడంతో పాటు పార్టీ అధిష్ఠానంతో భేటీకాను న్నట్టు తెలిసింది. ఈనెల 15న సాయంత్రం ఢిల్లీలో జరిగే మాజీ ప్రధాని పి.వి నరసింహారావు సంస్మరణ సభలో సిఎం రేవంత్‌రెడ్డి పాల్గొనే అవకాశం ఉన్నట్లు సమాచారం.

## బామ్మ.. పట్టరాని సంతోషంలో...
# ఇందిరమ్మ ఇళ్ల పట్టా అందుకున్న

తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పథకంలో భాగంగా.. లబ్ధిదారులకు విడతల వారీగా ఇంటి పట్టాలను పంపిణీ చేస్తోంది. ఈ క్రమంలో.. సోమవారం ఖమ్మం జిల్లాలోని చింతకాని మండల కేంద్రంలో ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క చేతుల మీదుగా పట్టాల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఒక వృద్ధురాలు తనకు ఇందిరమ్మ ఇంటి పట్టా లభించిన ఆనందంతో ఉబ్బితబ్బిబ్బైంది. ఆమె భట్టి విక్రమార్కకు శిరస్సు వంచి నమస్కరించడమే కాకుండా.. సభా వేదికపైనే సంతోషంతో డ్యాన్స్ చేసింది. వృద్ధురాలి ఈ అనూహ్య ఆనందం సభలో ఉన్న ఉపముఖ్యమంత్రి, ఇతర రాజకీయ ప్రముఖులు, అధికారులందరినీ ఆశ్చర్యంలో ముంచెత్తింది.

ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో ఏ ఒక్క కుటుంబం కూడా నిలువ నీడ లేకుండా ఉండకూడదని, ప్రతి పేద కుటుంబానికి ఇంటి కలను సాకారం చేసేందుకు ప్రభుత్వం దృఢ సంకల్పంతో ఉందని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు సంబంధించి ప్రతి వారం ఇంటి బిల్లులు చెల్లిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఇళ్ల నిర్మాణం ఒక పండుగలా జరుపుకోవాలని, ఎవరైనా తమ



గృహప్రవేశానికి ఆహ్వానిస్తే తప్పకుండా వస్తానని సభాముఖంగా తెలియజేశారు. ప్రతి పేద కుటుంబానికి ఒక ఇల్లు, ప్రతి మహిళకు ఆర్థిక స్థిరత్వం కల్పించాలనేదే తమ ప్రభుత్వ లక్ష్యమని ఆయన పునరుద్ఘాటించారు. తన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా పేదల కష్టాలను తాను స్వయంగా చూశానని, వారి ఇంటి కలను నెరవేర్చే ప్రభుత్వం తమదేనని ఆయన స్పష్టం చేశారు. ఈ పథకం పేదల జీవితాల్లో గణనీయమైన మార్పు తీసుకువస్తుందని ప్రభుత్వం భావిస్తోంది.

ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా.. సొంత స్థలం ఉండి పక్కా ఇల్లు లేని వారికి ప్రభుత్వం రూ. 5 లక్షల ఆర్థిక సహాయాన్ని అందిస్తుంది. ఈ మొత్తం ఒకేసారి కాకుండా.. ఇంటి నిర్మాణ దశల ఆధారంగా విడతలుగా విడుదల చేస్తుంది. సాధారణంగా ఈ నిధుల పంపిణీ నాలుగు దశల్లో జరుగుతుంది. మొదటి దశలో భాగంగా.. ఇంటి బేస్‌మెంట్ నిర్మాణం పూర్తయిన తర్వాత రూ. లక్ష ఆర్థిక సాయం లబ్ధిదారుల ఖాతాలో జమ చేస్తారు. రెండో దశలో భాగంగా.. గోడల నిర్మాణం పూర్తయిన తర్వాత మరో రూ. 1.25 లక్షలు విడుదల చేస్తారు.



## మలక్‌పేటలో
# కాల్పుల కలకలం

హైదరాబాద్‌లోని మలక్‌పేటలో కాల్పులు కలకలం సృష్టించాయి. మంగళవారం ఉదయం శాలివాహన నగర్‌లోని పార్క్ వద్ద చందు నాయక్ అనే వ్యక్తిపై దుండగులు కాల్పులు జరిపారు. అనంతరం అక్కడి నుంచి పరారయ్యారు. కాల్పుల్లో తీవ్రంగా గాయపడిన చందూనాయక్ అక్కడికక్కడే మరణించారు. సమాచారం అందుకున్న పోలీసులు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్నారు. పార్క్ సమీపంలో ఉన్న సీసీటీవీ కెమెరాల ఆధారంగా దుండగులను గుర్తించేందుకు ప్రయత్నిస్తున్నారు. కాగా, పార్క్‌లో వాకింగ్ చేసుకుంటుంగా ఒక్కసారిగా కాల్పులు జరగడంతో ప్రజలు భయాందోళనలకు గురయ్యారు. అక్కడి నుంచి పరుగులు పెట్టారు. ఈఘటనపై కేసు నమోదుచేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. మృతుడు చందూ నాయక్ స్వస్థలం నాగర్‌కర్నూల్ జిల్లా బల్మూరు మండలం నర్సాయిపల్లి అని పోలీసులు తెలిపారు. ప్రస్తుతం ఆయన సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడిగా పనిచేస్తున్నారని వెల్లడించారు. మంగళవారం ఉదయం 7.30 గంటల సమయంలో ఈ ఘటన జరిగినట్లు చెప్పారు. స్విఫ్ట్ కారులో వచ్చిన ముగ్గురు నుంచి నలుగురు దుండగలు శాలివాన నగర్ పార్కు వద్ద చందూ నాయక్ కళ్లలో కారం కొట్టారని, అనంతరం ఆయనపై ఆరు రౌండ్ల కాల్పులు జరిపారని పేర్కొన్నారు. అనంతరం అక్కడిని పరారయ్యారని తెలిపారు. మృతుని భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామన్నారు. దేవరుప్పలకు చెందిన సీపీఐ (ఎంఎల్) నాయకుడు రాజేశ్‌పై ఆమె అనుమానం వ్యక్తం చేశారని వెల్లడించారు. అయితే భూ తగాదాలే హత్యకు కారణంగా పోలీసులు భావిస్తున్నారు.

## యాదాద్రిలో ప్రియుడితో కలిసి
## భర్తను కారుతో ఢీకొట్టి
# హత్య చేసిన భార్య

యాదాద్రి భువనగిరి జిల్లాలో సినీఫక్కీలో భర్తను భార్య హత్య చేసింది. ప్రియుడితో కలిసి భర్తను భార్య కారుతో ఢీకొట్టి చంపేసింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం_ _ _ సోమవారం ఉదయం కాటేపల్లి వద్ద రోడ్డు ప్రమాదంలో స్వామి అనే వ్యక్తి మృతి చెందాడు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి సిసి కెమెరాను పరిశీలించారు. స్వామి బైక్ పై వెళ్తుండగా కారుతో ఢీకొట్టినట్లు పోలీసుల గుర్తించారు. స్వామిని కావాలనే కారుతో ఢీకొట్టినట్టు అనుమానాలు రావడంతో మృతుడి భార్యను పోలీసులు అదుపులోకి తీసుకొని విచారణ చేపట్టారు. కారును రెంటుకు తీసుకొని ప్రియుడితో కలిసి భర్తను చంపినట్టు ఒప్పకుంది. పోలీసులు కేసు నమోదు చేసి లోతుగా దర్యాప్తు చేస్తున్నారు. ఈ హత్యలో బామ్మర్ధి ప్రమేయంతో పాటు ఇద్దరు సుపారీ కిల్లర్లు ఉన్నట్టు పోలీసులు గుర్తించారు.




## ఏసీబీ అదుపులో
## రిటైర్డ్ ఈఎన్సీ మురళీధర్‌రావు

నీటిపారుదల శాఖ రిటైర్డ్ ఇంజినీర్ ఇన్ చీఫ్ మురళీధర్‌రావును ఏసీబీ అదుపులోకి తీసుకున్నది. ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో ఏసీబీ అధికారులు ఆయనపై కేసు నమోదుచేశారు. మంగళవారం ఉదయం జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసంపై దాడి చేసిన అధికారులు తనిఖీలు చేస్తున్నారు. అదేవిధంగా హైదరాబాద్, కరీంనగర్, జహీరాబాద్‌తోపాటు మొత్తం పది చోట్ల మురళీధర్‌రావు బంధువులు, సన్నిహితుల ఇండ్లలో తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఈఎన్సీగా పనిచేస్తుండగా భారీగా ఆస్తులు కూడబెట్టినట్లు ఆరోపణలు వచ్చాయి.

## బోయినపల్లిలో
## దొంగ అఘోరాల హల్‌చల్

రాయల్ ఎన్‌క్లేవ్‌లోని అయప్ప శబరి తీర్థం దేవాలయం వద్ద సోమవారం దొంగ అఘోరాలు హల్‌చల్ చేశారు. ఆలయ పునర్‌నిర్మాణ పనులు జరుగుతున్నాయి. ఇందులో భాగంగా ఉదయం గర్భగుడి నిర్మాణం కోసం ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. ఆ సమయంలో ఓ తెల్లరంగు కారు వచ్చి అక్కడ ఆగింది. అందులో నుంచి అఘోరాల వేషధారణలో ఉన్న ఇద్దరు, బాబాల వేషధారణలో ఉన్న ఐదుగురు దిగి ఆలయం లోపలికి వెళ్లారు. హిందీలో ఏవో మంత్రాలు చదువుతూ ఆలయ పూజారి, భక్తులను అయోమయానికి గురిచేశారు.వారి వింత చేష్టలను గమనించిన పూజారులు శ్రీకేష్, మధు విషయాన్ని అక్కడే ఉన్న ఆలయ ఫౌండర్ చైర్మన్ కపిల్ బరాబరికి తెలిపారు. ఏ పూజలు చేస్తారని ఆయన వారిని ప్రశ్నించగా.. పొంతనలేని సమాధానాలు చెప్పారు. మీరు ఎక్కడి నుంచి వచ్చారనగా.. చార్‌ధామ్ యాత్ర చేస్తున్నామని చెప్పారు. చార్‌ధామ అంటే ఏమిటని ఆయన అడగగా.. గంగోత్రి, యమునోత్రి, కేదార్‌నాథ్, బద్రీనాథ్ చెప్పారు. దీంతో వారు నిజమైన అఘోరాలు కాదని నిర్ధారణకు వచ్చి పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పారిపోయారు. ఈ సందర్భంగా ఆలయ పూజారి శ్రీకేష్ మాట్లాడుతూ మోసం చేస్తూ డబ్బులు దండుకుంటున్న దొంగ అఘోరాలు, బాబాలతో అప్రమత్తంగా ఉండాలని భక్తులకు సూచించారు.





# హెబ్బా నడుమందాలు

యంగ్ బ్యూటీ హెబ్బా పటేల్ ఈ మధ్య సినిమాల్లో పెద్దగా కనిపించకపోయినా.. సోషల్ మీడియాలో మాత్రం ఫుల్ యాక్టీవ్ గా ఉంటుంది. ఎప్పటికప్పుడు తన గ్లామరస్ ఫొటో షూట్లతో నెటిజన్లను ఆకట్టుకుంటుంది.హై వేస్ట్, థార్న్ స్టైల్ జీన్స్ విత్ వైట్ స్లీవ్ లెస్ టాప్ లో ఫొటోలకు స్టన్నింగ్ ఫోజులిచ్చింది. ఈ పిక్స్ ప్రస్తుతం నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి.ఈ పిక్స్ చూసిన వారంతా హెబ్బా ఫ్యాషన్ సెన్స్ కి ఫిదా అవుతున్నారు. ఆమె పిక్స్ పై లైకుల వర్షం కురిపిస్తున్నారు.హెబ్బా తెలుగులో 'నేను నాన్న నా బాయ్ ఫ్రెండ్స్' యూత్ లో ఫుల్ క్రేజ్ దక్కించుకుంది.ఆ తర్వాత ఈ బ్యూటీ పలు సినిమాల్లో నటించినప్పటికీ ఆశించిన స్థాయిలో విజయం దక్కలేదు.రీసెంట్ గా 'ఓదెల' సినిమాతో మరోసారి ప్రేక్షకులను మెప్పించింది.హెబ్బా తెలుగుతో పాటు తమిళ్, కన్నడ సినిమాల్లోనూ నటించింది.

నేటి దినపత్రిక సూర్య www.suryaa.com EVENING EDITION 4PM

## తెలంగాణ హైకోర్టుకు కొత్త జడ్జిగా జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్



దేశంలో మరోసారి పలువురు ప్రధాన న్యాయమూర్తుల బదిలీలు జరిగాయి. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తులను మార్చేందుకు సుప్రీంకోర్టు కొలీజియం ఇచ్చిన సిఫార్సులను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదించడంతో వివిధ రాష్ట్రాల హైకోర్టుల న్యాయమూర్తులను బదిలీచేస్తూ కేంద్ర న్యాయశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ క్రమంలో తెలంగాణ హైకోర్టుతో పాటు పలు రాష్ట్రాల హైకోర్టులకు కేంద్రం కొత్త న్యాయమూర్తిలను నియమించింది. తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్ కేంద్రం నియమించింది. ఇదువరకు త్రిపుర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా ఉన్న జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్ తాజా ఉత్తర్వులతో తెలంగాణ హైకోర్టుకు బదిలీ అయ్యారు. కాగా త్రిపుర హైకోర్టు న్యాయమూర్తిగా ఝూర్ఖండ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా ఉన్న జస్టిస్ ఎం. ఎస్. రామచంద్రరావును బదిలీ అయ్యారు. మద్రాస్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ కే. ఆర్. శ్రీరామ్‌ను రాజస్థాన్‌కు బదిలీ చేశారు. రాజస్థాన్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా ఉన్న జస్టిస్ మణీంద్ర మోహన్ శ్రీవాస్తవను కేంద్రం మద్రాస్ హైకోర్టుకు బదిలీ చేసింది. ఇక మద్రాస్ హైకోర్టు న్యాయమూర్తిగా ఉన్న జస్టిస్ బట్టు దేవానంద్‌ను ఏపీ హైకోర్టుకు బదిలీ చేస్తూ కేంద్ర న్యాయశాఖ ఉత్తర్వులు జారీ చేసింది.



## భారత్‌పై ఇంగ్లండ్ గెలుపు

ఇంగ్లండ్‌తో జరిగిన మూడో టెస్టులో టీమిండియా ఓటమి అభిమానులను నిరాశకు గురి చేసింది. బ్యాటింగ్ వైఫల్యం భారత్ గెలుపు ఆశలపై నీళ్లు చల్లింది. ఇంగ్లండ్ విధించిన 192 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని కూడా టీమిండియా ఛేదించలేక పోయింది. రెండో ఇన్నింగ్స్‌లో కీలక ఆటగాళ్లందరూ చేతులెత్తేశారు. కెఎల్ రాహుల్, రవీంద్ర జడేజాలు తప్పిస్తే మిగతా వారు పూర్తిగా తేలిపోయారు. యువ ఓపెనర్ యశస్వి జైస్వాల్ లార్డ్‌లో ఘోరంగా విఫలమయ్యాడు. తొలి ఇన్నింగ్స్‌లో 13, రెండో ఇన్నింగ్స్‌లో (0)కే పెవిలియన్ చేరాడు. కెప్టెన్ శుభ్‌మన్ గిల్ కూడా రెండు ఇన్నింగ్స్‌లలో నిరాశ పరిచాడు. మొదటి ఇన్నింగ్స్‌లో (16), రెండో ఇనిన్నగ్స్‌లో (6) పరుగులు మాత్రమే చేశాడు. కరుణ్ నాయర్ మరోసారి తేలిపోయాడు. జట్టుకు అండగా నిలుస్తాడని భావిస్తే 14 పరుగులకే పెవిలియన్ చేరాడు. ఈ సిరీస్‌లో ఇప్పటి వరకు ఆడిన ఆరు ఇన్నింగ్స్‌లలో కూడా నాయర్ ఘోర వైఫల్యం చవిచూశాడు. రెండో ఇన్నింగ్స్‌లో రిషబ్ పంత్, సుందర్‌లు కూడా విఫలమయ్యారు. పంత్ 9 పరుగులకే పెవిలియన్ చేరాడు. సుందర్ ఖాతా కూడా తెరవలేక పోయాడు. జడేజా ఒక్కడే ఒంటరి పోరాటం చేశాడు. ఇంగ్లండ్ బౌలర్లను దీటుగా ఎదుర్కొన్న జడేజా 61 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. నితీశ్‌కుమార్, బుమ్రా, సిరాజ్‌లతో కలిసి జడేజా భారత్‌ను గెలిపించేందుకు చివరి వరకు పోరాడినా ఫలితం లేకుండా పోయింది. టాప్ ఆర్డర్‌లో ఒకరిద్దరూ రాణించినా మ్యాచ్‌లో ఫలితం మరో విధంగా ఉండేదనడంలో ఎలాంటి సందేహం లేదు.



## కొత్త రేషన్ కార్డులు.. ఇంకాస్త సమయం..

### మంత్రి ఉత్తమ్

తెలంగాణలో కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంపై రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. సూర్యాపేట జిల్లాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభమైన ఈ కార్యక్రమం.. రాష్ట్ర రాజకీయాల్లో ఒక గేమ్ చేంజర్ అవుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ప్రస్తుతం ప్రింటింగ్ దశలో ఉన్న రేషన్ కార్డులు సిద్ధమయ్యాక భౌతికంగా లబ్ధిదారులకు అందజేస్తామని.. అప్పటి వరకు రేషన్ కార్డు నంబర్‌తో పాటు కుటుంబ వివరాలు లబ్ధిదారుల జాబితాలో చేరుస్తామని తెలిపారు. వీరందరికీ వచ్చే నెల నుంచి రేషన్ బియ్యం అందుతాయని స్పష్టం చేశారు. అయితే ఇప్పటికే మూడు నెలల రేషన్ పంపిణీ చేసిన ప్రభుత్వం సెప్టెంబర్ నెల నుంచి కొత్తగా రేషన్ పంపిణీ చేసే అవకాశాలే ఎక్కువగా ఉన్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తమ ప్రభుత్వం విప్లవాత్మక మార్పులు తెచ్చి ప్రజలకు నాణ్యమైన సన్నబియ్యం అందిస్తోందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. గత పదేళ్లలో రాష్ట్రంలో అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు ఇవ్వలేదని.. కేవలం ఉప ఎన్నికలు వచ్చినప్పుడు మాత్రమే పంపిణీ చేశారని ఆయన గత ప్రభుత్వాన్ని విమర్శించారు. తమ ప్రభుత్వం ఎన్నికల వాగ్దానాన్ని నిలబెట్టుకుంటూ అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు ఇచ్చే ప్రక్రియను ప్రారంభించిందని చెప్పారు. ప్రస్తుతం రాష్ట్రంలో 89 లక్షల రేషన్ కార్డులు ఉండగా.. అదనంగా 95 లక్షల కొత్త కార్డులు ఇవ్వబోతున్నామని వివరించారు. దీంతో పాత, కొత్త కార్డులతో కలిపి మొత్తం లబ్ధిదారుల సంఖ్య 3 కోట్ల 10 లక్షలకు చేరుతుందని తెలిపారు. ఏడాదికి రూ.13 వేల కోట్లు వ్యయం చేస్తూ ప్రతి లబ్ధిదారుడికి నాణ్యమైన సన్నబియ్యం పంపిణీ చేస్తామని ప్రకటించారు. ఇంత భారీ స్థాయిలో.. నాణ్యమైన సన్నబియ్యంతో అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు అందించడం దేశంలోనే తెలంగాణలో ప్రథమం అని, ఇంతకంటే గొప్ప సంక్షేమ పథకం మరెక్కడా ఉండదని ఆయన అన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఇచ్చిన రేషన్ బియ్యం ప్రజలు తినేవారు కాదని విమర్శించారు. కొత్త రేషన్ కార్డుల మోడల్ ఖరారైందని ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పారు. దారిద్య్రరేఖకు దిగువన ఉన్న వారికి మూడు రంగులతో కూడిన కార్డు, ఎగువన ఉన్న వారికి గ్రీన్ కార్డు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఇది పారదర్శకతను పెంచడంతో పాటు, లబ్ధిదారుల వర్గీకరణకు ఉపయోగపడుతుందని భావిస్తున్నారు. ఇంతటి సార్థకత ఉన్న ఈ కార్యక్రమంపై ప్రతిపక్షాలు రాజకీయ దురుద్దేశంతో విమర్శలు చేయడం వారి విజ్ఞతకే వదిలేస్తున్నానని మంత్రి వ్యాఖ్యానించారు. పేదల సంక్షేమానికి కట్టుబడి ఉన్న తమ ప్రభుత్వం, ఎన్నికల హామీలను నెరవేర్చడంలో వెనుకడుగు వేయదని ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు.



## దుల్కర్‌తో పూజ!

బుట్టబొమ్మ పూజా హెగ్డేకు హిట్ అనేది పలకరించి దాదాపు అయిదేళ్లు కావస్తుంది. 'అల వైకుంఠపురం' తర్వాత ఆమెకు హిట్ లేదు. కానీ అవకాశాలు మాత్రం తలుపు తడుతూనే ఉన్నాయి. పూజా హెగ్డే అందమే అందుకు కారణం కావొచ్చు. ప్రస్తుతం ఈ ముద్దుగుమ్మ తమిళ అగ్ర నటుడు విజయ్ చివరి చిత్రం 'జననాయగన్'లో హీరోయిన్‌గా నటిస్తున్నది. అలాగే లారెన్స్ స్వీయ దర్శకత్వంలో నటిస్తున్న 'కాంచన 4' లోనూ ఈ బుట్టబొమ్మే కథానాయిక. రీసెంట్‌గా సూపర్‌స్టార్ రజనీకాంత్ 'కూలీ' సినిమా స్పెషల్ సాంగ్‌లో కూడా పూజా నర్తించిన విషయం తెలిసిందే. తాజా సమాచారం ప్రకారం ఈ అందాలభామను మరో అద్భుత అవకాశం వరించిందట. దుల్కర్ సల్మాన్ తెలుగులో ఓ ప్రేమకథా చిత్రంలో నటిస్తున్నారు. నూతన దర్శకుడు హరి దర్శకుడిగా పరిచయం అవుతున్న ఈ సినిమాలో పూజా హెగ్డే కథానాయికగా ఎంపికైనట్టు తెలుస్తున్నది. అదే నిజమైతే.. పూజా రొట్టె విరిగి నేతిలో పడ్డట్టే.

## మన ప్రేమకథలతోనే ప్రాబ్లం

గత ఏడాది 'క' చిత్రంతో మంచి విజయాన్ని సొంతం చేసుకున్నాడు యువ హీరో కిరణ్ అబ్బవరం. ఆయన తాజా చిత్రం 'కె-ర్యాంప్'. జైన్స్ నాని దర్శకుడు. రాజేష్ దండ, శివ బొమ్మకు నిర్మాతలు. యుక్తి తరేజా కథానాయికగా నటిస్తున్నది. అక్టోబర్ 18న ప్రేక్షకుల ముందుకురానుంది. సోమవారం ఈ సినిమా నుంచి 'రిచెస్ట్ చిల్లర్ గయ్' పేరుతో గ్లింప్స్ విడుదల చేశారు. ఇందులో మాస్ ఆటిట్యూడ్ ఉన్న కుమార్ అనే యువకుడిగా కనిపించారు కిరణ్ అబ్బవరం. 'మనం మలయాళ ప్రేమకథలు హిట్‌చేస్తాం. కానీ తెలుగు ప్రేమకథలతోనే ప్రాబ్లం. ఎందుకంటే ఆ సినిమాల్లో ఉండే అథెంటిసిటీ మన సినిమాల్లో ఉండదు.




హెచ్‌వోడీ లైంగిక వేధింపులు.. మృత్యువుతో

## పోరాడి బీఈడీ విద్యార్థిని మృతి

'నీవు ఇక్కడ చదువు కొనసాగించాలంటే నాకు లైంగిక ప్రయోజనాలు కల్పించాల్సిందే ' అని డిమాండ్ చేస్తూ వేధించడమే కాక, అలా చేయకపోతే నీ భవిష్యత్తును నాశనం చేస్తానంటూ విభాగాధిపతి అధ్యాపకుడు చేస్తున్న వేధింపులు తట్టుకోలేక ఆత్మహత్యా యత్నానికి పాల్పడిన బీఈడీ విద్యార్థిని మృతిచెందింది. ఒడిశాలోని బాలాసోర్‌లో తాను చదువుతున్న కాలేజీ ఆవరణలోనే ఈ నెల 12న యువతి నిప్పంటించుకున్న విషయం తెలిసిందే. మూడు రోజులపాటు మృత్యువుతో పోరాడిన ఆమె సోమవారం రాత్రి మరణించింది. 20 ఏండ్ల బాధిత యువతి బాలాసోర్‌లోని ఫకీర్ మోహన్ అటానమస్ కాలేజీలో బీఈడీ చదువుతున్నది. ఆమెను తన లైంగిక వాంఛలు తీర్చాలంటూ హెచ్‌వోడీ సమీర్ కుమార్ సాహూ కొన్ని రోజులుగా వేధిస్తున్నాడు. దీనిపై బాధితురాలు ఈ నెల 1న అంతర్గత ఫిర్యాదుల కమిటీకి ఫిర్యాదు కూడా చేసింది. దీనిపై వారం రోజుల్లో చర్యలు తీసుకుంటారని ఆమె ఆశించింది. అయితే కమిటీ నుంచి ఎలాంటి స్పందన లేకపోవడంతో బాధితురాలు, మిగతా విద్యార్థులు శనివారం (ఈనెల 12న) కాలేజీ గేట్ ముందు ఆందోళన నిర్వహించారు.

## భార్యతో ఫోన్‌లో మాట్లాడుతూ సీఆర్‌పీఎఫ్ జవాను ఒకరు తుపాకితో కాల్చుకుని ఆత్మహత్య

భార్యతో ఫోన్‌లో మాట్లాడుతూ సీఆర్‌పీఎఫ్ జవాను ఒకరు తుపాకితో కాల్చుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఛత్తీస్‌గఢ్‌లోని రాయ్‌పూర్‌లో 65వ బెటాలియన్‌లో జరిగిందీ ఘటన. పూర్తి వివరాల్లోకి వెళితే.. శ్రీసత్యసాయి జిల్లా, కనగానపల్లి మండలం శివపురంకొట్టాలకు చెందిన జవాన్ కంచుకోట మురళి (30) ఆదివారం రాత్రి పది గంటల సమయంలో తన భార్య లోకపావనితో ఫోన్‌లో మాట్లాడాడు. భోజనం అయిందా ? పిల్లలు తిన్నారా ? అని అడిగాడు. నాన్న ఆరోగ్యం రోజురోజుకు క్షీణిస్తోందని, జాగ్రత్తగా చూసుకోవాలని చెప్పాడు. చెల్లికి మంచి సంబంధం చూసి పెళ్లి చేయాలని, పిల్లలను బాగా చదివించి గొప్పస్థానంలో ఉంచుదామని చెప్పాడు. ఇప్పటికే రూ. 34 లక్షల అప్పు అయిందని, నువ్వు కుటుంబానికి ఆసరాగా ఉండి జాగ్రత్తగా చూసుకోవాలని కోరాడు. ఆ తర్వాత 'సెలవు' అని చెప్పి తుపాకితో కాల్చుకున్నాడు.పావని పిలిచినా అటునుంచి స్పందన రాలేదు. సమీపంలోని సహచర జవాన్ శబ్దం విని చూసే సరికి మురళి నేలపై కుప్పకూలిన స్థితిలో కనిపించాడు. మురళి 2017లో



సీఆర్‌పీఎఫ్‌లో జవాన్‌గా చేరాడు. అనంతపురానికి చెందిన లోకపావనిని ఐదు సంవత్సరాల క్రితం ప్రేమ వివాహం చేసుకున్నాడు. వీరికి నాలుగేళ్ల కుమారుడు తారక్‌రామ్, రెండేళ్ల కుమార్తె మహి ఉన్నారు.మురళి తండ్రి ముత్యాలన్న చర్మ క్యాన్సర్‌తో బెంగళూరులోని ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటున్నారు. ఈ చికిత్స కోసం దాదాపు 30 లక్షల రూపాయల అప్పు తీసుకున్నారు. అదే సమయంలో మురళి సోదరికి పెళ్లి చేయాల్సిన బాధ్యత కూడా ఉంది. ఇదిలా ఉండగా, నాలుగు నెలల క్రితం మురళి కారును స్నేహితుడు నడుపుతుండగా పెనుకొండ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మృతి చెందాడు.